


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 04 జులై 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్



# బెల్టు షాపులతో బేజారు

2 లో

- గల్లీకో బెల్టు షాపు
- బ్రాంధీ షాపుల మించి బెల్టు షాపులలో అమ్మకాలు
- రోజు వారి కష్టం బెల్టు షాపులకే సగం ధార దత్తం
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- మూడు పువ్వులు ఆరుకాయలుగా బెల్టు షాపు దందా
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అబ్కారీ శాఖా
- నిత్యవసరాల కంటే విరివిగా అందుబాటులో మద్యం
- మామూళ్ళ బాగోతమే కారణమంటున్న ప్రజలు
- అబ్కారీ శాఖా మత్తు వదిలేదెప్పుడంటున్న ప్రజలు

## ఇకపై అన్ని అత్యవసర సేవలకు
# ఒకే నెంబర్ డయల్

▶ పోలీస్, ఫైర్, రోడ్డు ప్రమాదాలు, మెడికల్, ఉమెన్, చిల్డ్రన్ అత్యవసర సేవలకు 112 ▶112 డయల్ చేయగానే జీపీఎస్ ద్వారా ట్రాక్ చేసి నేరుగా సేవలు ▶ ప్యానిక్ బటన్ ను గట్టిగా నొక్కితే ఆండ్రాయిడ్ ఫోన్ నుండి 112 కి కాల్ ▶ ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా చర్యలు ▶ ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం

3లో

## వసతి గృహాలోని విద్యార్థులకు
# నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



-మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలి
- విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

2లో



3లో

విద్యారంగం బలోపేతం దిశగా
# ప్రభుత్వం చర్యలు

- ప్రతి పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి
- మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలి
- ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలి
- తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష



అభినవ్ అధికారులను ఆదేశించారు.లక్ష్మణచందా మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీలు, ఎరువుల దుకాణాలను పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్,రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని అవసరమైన సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. పారిశుధ్యం మెరుగుపరిచి, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు.అనంతరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి, తరగతుల పరిస్థితి, మిడ్డే మీల్, ఉపాధ్యాయుల హాజరు, ( మిగితా..2లో )

# రోడ్ల అవస్థలు తీర్చండి సారు

**తిర్యానీ సూర్య మేజర్ న్యూస్ :**

తిర్యాని మండలంలో వర్షాకాలం ప్రారంభమైంది అంటే చాలు మండలంలోని చాలా గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోతాయి. మండలంలో చాలా ప్రాంతాలు మారుమూల అడవి ప్రాంతంలో ఉండడం సరైన రోడ్లు సౌకర్యాలు లేక అక్కడ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అర్జున్ లొద్ది గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా



బుర్ధమయం అయిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది దీంతో అటుగా ఉన్న గ్రామాల ప్రజలు వారే స్వయంగా వచ్చి శ్రమదానం నిర్వహించి రోడ్డు పైన బండలు వేసుకొని తాత్కాలికంగా రోడ్డు నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మారుమూల గిరిజన ప్రాంతాలకు ఇంక స్వతంత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన గిరిజనుల తలరాతలు మారడం లేదంటూ మండిపడ్డారు. ఇక మండలంలో అధికారులు ఉన్నారు అన్నట్టే గాని ఏరోజు మా సమస్యలను వారు అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికలు ఉన్నప్పుడు ఎన్ని అడ్డంకులు ఉన్న తమ గ్రామాలకు వచ్చి హామీలు ఎన్నో ఇస్తున్నారని, కానీ ఇప్పటివరకు ఏహామీని నెరవేర్చలేకపోయారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షాకాలం పోయేదాకా అయినా తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం 04 జులై 2025

# బెల్టు షాపులతో బేజారు

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వాలు మారుతున్న ప్రజలు జీవితాలలో ఏ మాత్రం మార్పు జరుగడం లేదని ప్రజలు వాపోతున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బెల్టు షాపులను నియంత్రిస్తామని చెప్పినప్పటికి అమలు మాత్రం కావడంలేదని ప్రజలు వాపోతున్నారు.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాలలో విచ్చల విడిగా బెల్టు షాపులు కొనసాగుతున్నాయి.జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలో నిత్యవసరాల సరకులు అందుబాటులో ఉంటాయో లేదో కానీ మద్యం మాత్రం ఎల్ల వేళలా అందుబాటులో ఉంటుందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.అయా గ్రామాలలో ఉన్న బెల్టు షాపులలో దొరకని మద్యం మంటూ లేదంటే అతిశయోక్తిలేదేమో.అన్ని రకాల బ్రాండులను బెల్టు షాపులలో అందుబాటులో ఉంటున్నాయి అంటే అమ్మకాలు ఏరీతిన జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.మద్య ప్రియులు మద్యం దుకాణాల వద్దకు వెళ్ళి కొనుగోలు చేయడం కంటే అధిక ధరలకు అందుబాటులో ఉన్న బెల్టు షాపులోనే కొనుగోలు చేసి ఆనందిస్తున్నారు.దీంతో అడ్డగోలుగా కొనసాగుతున్న మద్యం షాపులతో ఇష్టారీతిన మద్యం సేవించి ఇంట్లో గొడవలకు కారణం కావడానికి పరోక్షంగా బెల్టు షాపులు దోహద పడుతున్నాయి.

### అధిక ధరలకు విక్రయిస్తూ అడ్డ గోలుగా దోచుకుంటున్నారు..

మద్యం ప్రియుల అవసరాన్ని అసరగా చేసుకొని బెల్టు షాపుల యాజమానులు క్వార్టర్,బీర్లకు అదనంగా రూ.20 నుండి 30 రూపాయల వరకు అడ్డగోలుగా వసూలు చేస్తూ అమాయక పేద ప్రజలు అడ్డగోలుగా దోచుకుంటున్నారు.అంతే కాకుండా నిబంధనలకు విరుద్దంగా సిట్టింగ్‌లను కూడా నిర్వహిస్తున్నారని ప్రజలు బాహాటంగానే అనుకుంటున్నారు.ఇదంతా అబ్కారీ శాఖాకు



మామూళ్ళు ముట్టడడంతోనే ఇదంతా బాహాటంగా జరుగుతున్నదనే ఆరోపణలు సైతం వెలువడుతున్నాయి.

### రోజువారి కష్టంలో సగం బెల్టు షాపులకే దారాదత్తం...

గ్రామీణ ప్రాంతాలలో కూలీ నాలీ చేసుకొని జీవనం సాగించే నిరుపేదల కష్టంలో సగం బెల్టు షాపులకు దారాదత్తం చేస్తూ కుటుంబాన్ని విస్మరిస్తున్నారని మహిళలు పేర్కొంటున్నారు.నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న బెల్టు షాపులను నియంత్రించాల్సిన అబ్కారీ,పోలీసు శాఖా చూసి చూడనట్లు వ్యవహించడం వెనుక మామూళ్ళ బాగోతమే కారణమని ప్రజలు పేర్కొంటున్నారు.దీంతో ప్రతి గ్రామంలో బెల్టు షాపులు మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నాయి. నిత్యవసరాల కంటే విరివిగా అందుబాటులో మద్యం.....

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో ఉన్న షాపులలో నిత్యవసరాలు దొరుకుతాయో లేదో కానీ మద్యం దొరకుతుందని అయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ పాల్గొన్న వారు మాత్రమే అయా ప్రాంతాలలో మద్యం షాపులను ఏర్పాటు చేసికొని మద్యం విక్రయాలు కొనసాగించాలి.ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ప్రతి గ్రామాలలో పదుల సంఖ్యలో బెల్టు షాపులు కొనసాగుతున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ పొందిన మద్యం షాపులకు ఎక్సైజ్ శాఖా మద్యాన్ని సరఫరా చేస్తుంది.దానికి గాను వారు డిడిల రూపంలో మద్యానికి సరిపడా డబ్బులను చెల్లించి మద్యాన్ని పొందుతారు.మరి బెల్టు షాపుల వారికి మద్యాన్ని సరఫరా చేస్తున్నది స్థానిక మద్యం షాపువారా..?లేదా ఇతర మార్గాల ద్వారా పొందుతున్నారా..? అనే విషయాన్ని బహిర్గతం చేయాల్సింది అబ్కారీ శాఖనే.

### అబ్కారీ శాఖా మత్తు వదిలేదెప్పుడు...

జిల్లాలో విచ్చల విడిగా కొనసాగుతున్న బెల్టు షాపుల నియంత్రణకు చర్యలు తీసుకుంటరా..?లేక మత్తులోనే ఉంటరా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బెల్టు షాపులతో సామాన్య ప్రజలు జీవితాలు రోడ్డు పాలు అవుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు.ఇప్పటికైనా అబ్కారీ శాఖా నిద్ర మత్తు వదిలి బెల్టు షాపుల బెల్టు తీయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల కోరిక ఏమేరకు నెరవేరుతుందో వేచి చూడాల్సిందే..!

# జిల్లాలో ఫారెస్ట్ శాఖ మాఫియా శాఖగా మారింది-సీపీఎం.

## - జిల్లా కేంద్రంలో ఫారెస్ట్ శాఖ దిస్టి బొమ్మ ధగ్నం.

**మంచిర్యాల టౌన్, జులై 3,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లాలో ఫారెస్ట్ శాఖ అంటే నే మాఫియా శాఖగా మారిందని సిపిఎం జిల్లా కమిటీ ఆరోపించింది. గురువారంఫారెస్ట్ శాఖ దిస్టి బొమ్మను ధగ్నం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అండతో అధికారులు దుర్మార్గంగా వ్యవరిస్తున్నరు అన్నారు.ఆదివాసీల,పేదలపై అక్రమ కేసులు పెట్టి హింసకు గురి చేస్తున్నారు అన్నారు. జన్నారం మండలంలోని తపాల పూర్ లో ఆదివాసీలు దైవంగా పూజిస్తున్న భీమన్న దేవుడి గుడిని కూడ ఫారెస్ట్ శాఖ అధికారులు ద్వంసం చెయ్యడం సిగ్గు చేటు అన్నారు.ఈ దుర్మార్గాన్ని అడ్డుకొని నిలదీసిన ఆత్రం రాజుపైన తన ఇద్దరి కుమారులైన ఆత్రం రవి కుమార్,ఆత్రం సుధాకర్ లపైన ఫారెస్ట్ శాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసి లక్షెట్ పెట్ రేంజిలో అర్ధ రాత్రి వరకు బందించడం శోచనీయం అన్నారు.జిల్లాలో ఫారెస్ట్ శాఖ అంటేనే మాఫియా శాఖగా అర్దం వచ్చే విధంగా వ్యవరిస్తున్నరు అన్నారు.మందమర్రి మండలంలో గుట్టలను త్రవ్వక పోతు ప్రకృతిని ధ్వంసం చేస్తున్న బడ బాబులను పట్టుకునే దమ్ము ఫారెస్ట్ శాఖ అధికారులు లేదు అన్నారు.వీళ్ళ పెత్తనం,దౌర్జన్యాలు ఆదివాసీల,పేదలపై మాత్రమే చూపిస్తున్నారు అన్నారు.ఆదివాసీల ఆచారాలను, సంప్రదాయాలను,వారి మనుగడను,దైవాలను విద్వంసం చేస్తున్న ఫారెస్ట్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంకె రవి సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,జిల్లా కమిటీసభ్యులు రంజిత్ కుమార్, శ్రీనివాస్,కె.ప్రేమ్ కుమార్,నాయకుల్లు రాజు,అరిగేల మహేష్, దూర్కే మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థుల విద్యా స్థాయి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు,గణిత పాఠాలు చేయించి వారిని ప్రోత్సహించారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. వన మహోత్సవంలో విద్యార్థుల భాగస్వామ్యం పెంచాలన్నారు.అంగన్వాడీలలో చిన్నారులకు పోషకాహారం,బొమ్మల పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను తొలగించాల్సిన అవసరం



ఉందన్నారు.తర్వాత గ్రోమోర్ ఎరువుల దుకాణంలో నిల్వలు, రిజిస్టర్లు, విక్రయ వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు నకిలీ విత్తనాలు, మందులు విక్రయించకూడదని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జులై నెలకు అవసరమైన 9000 మెట్రిక్ టన్నుల యూరియా గాను ఇప్పటివరకు 8800 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.రైతులకు ఎరువులు సమయానికి అందేలా మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ కొనసాగుతోందన్నారు.ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే, సంబంధిత షాపులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఎంఆర్‌పి ధరలకు విక్రయించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లా విద్యాధికారి రామారావు,జిల్లా వైద్యాధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంఈఓ అశోక్ వర్మ,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**- మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలి - విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**- పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతనిధి, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ అహ్మద్ తో కలిసి సందర్శించి వంటశాల, నిత్యవసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమ పద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు



పోషకాహారం అందించాలని, విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గురుకుల పాఠశాల భవనం మూత్రశాలలు, సౌచాలయాలు, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆభరణలోని ఖాళీ స్థలాలలో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సంరక్షించాలని, వంటలో అవసరం అయ్యే కూరగాయల కొరకు బెండకాయ, వంకాయ, బీరకాయ, టమాటో ఇతర మొక్కలు నాటాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాసిపేట గురుకులంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**బెల్లంపల్లి, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకులంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ యశ్వంత్, డాక్టర్ వంశీ లు విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. అలాగే ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అంజయ్య విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ సుందరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా గురువారం విద్యార్థులకు వైద్య పరీక్షలు




నిర్వహించామన్నారు. ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరం వల్ల విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి చదువులో ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు వెళ్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు,విమెన్ ఎంపవర్మెంట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర సువర్ణ, మెడికల్ కోఆర్డినేటర్ సిహెచ్ .సుదర్శన్ సభ్యులు ప్రభాకర్ ,సమ్మయ్య ,నరసయ్య మహేశ్వర్ రెడ్డి,జయ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై అన్ని అత్యవసర సేవలకు ఒకే నెంబర్ డయల్ 112

**- పోలీస్, ఫైర్, రోడ్డు ప్రమాదాలు, మెడికల్, ఉమెన్, చిల్డ్రన్ అత్యవసర సేవలకు 112 - 112 డయల్ చేయగానే జీపీఎస్ ద్వారా ట్రాక్ చేసి నేరుగా సేవలు - ప్యానిక్ బటన్ ను గట్టిగా నొక్కితే ఆండ్రాయిడ్ ఫోన్ నుండి 112 కి కాల్ - ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా చర్యలు- ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం**



**లక్షెట్టిపేట,జూలై 03,సూర్య మేజర్ న్యూస్,**

**ప్రత్యేక కథనం :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా అన్ని అత్యవసర సేవల కోసం ఒకే నంబర్ 'డయల్ 112' రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకవచ్చింది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర నెంబర్ 112ను అమలులోకి తెచ్చింది. ఇది వరకు ఉన్న పోలీస్ 100, ఫైర్ 101. మెడికల్ 108. చైల్డ్ 1098 వంటి అన్ని సేవలకు ఇకపై 112కు కాల్ చేయవచ్చు. జీపీఎస్ ద్వారా ప్రదేశాన్ని గుర్తించి అధికారులు త్వరగా సంఘటన స్థలానికి చేరుకుంటారు. ఇకపై ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా ప్రజలు కేవలం 112కు ఫోన్ చేస్తే సరిపోతుంది. ఈ వ్యవస్థ ప్రజలకు సహాయాన్ని చేరువ చేయడమే కాకుండా.. అత్యవసర సమయాల్లో వేగవంతమైన స్పందనను అందిస్తుంది.

ఇది రాష్ట్ర భద్రతా వ్యవస్థలో ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. రెండు నెలల వరకు పాత నంబర్లకు కాల్ చేసినా 112కు అనుసంధానం అవుతుందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఈ నంబర్ లపై అవగాహన కల్పించనుంది. ఇది కేవలం ఒక ఫోన్ నంబర్ మాత్రమే కాదు, అత్యవసర కాల్స్ ను ఒకే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసే సమగ్ర సాంకేతిక వేదిక, ఈ వ్యవస్థలో జీపీఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) ట్రాకింగ్ సామర్థ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఎవరైనా 112కు ఫోన్ చేసిన వెంటనే, వారి ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించి సమీపంలో అందుబాటులో ఉన్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను తక్షణమే సంఘటన స్థలానికి పంపేలా ఈ వ్యవస్థను రూపొందించారు. ఇదివరకు ఉన్న డయల్ 100 ద్వారా పట్టణ ప్రాంతాల్లో సగటున 10 నిమిషాలో చేరుకుంటుండగా 112తో సమయాన్ని 8 నిమిషాలకు తగ్గించాలని లక్ష్యంగాపెట్టుకున్నారు.అత్యవసర సమయంలో వివిధ నంబర్లను గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. ఏ రకమైన ఆపద వచ్చినా ఒకే నెంబర్ కు కాల్ చేయడం ద్వారా పోలీసులు, అగ్నిమాపక దళం, వైద్య సిబ్బంది, ఇతర సంబంధిత అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో కీలకమైన సమయాన్ని ఆదా చేస్తుంది. తెలంగాణ పోలీస్ శాఖ ఈ నూతన వ్యవస్థపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది.. సోషల్ మీడియా మాధ్యమాలు, ఇతర ప్రసార సాధనాల ద్వారా డయల్ 112 ప్రాముఖ్యతను, వినియోగాన్ని వివరిస్తారు. ట్రాఫిక్ కూడళ్ల వద్ద, ప్రజా రద్దీగా ఉండే ప్రదేశాల్లో పోస్టర్లను, బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు.అంతేకాకుండా పోలీసు అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బందికి ఈ వ్యవస్థపై ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. తద్వారా వారు నూతన సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోగలరు. విపత్తు నిర్వహణ, నేర నియంత్రణలో ఇవి ఒక బలమైన సాధనంగా నిలుస్తుంది. భవిష్యత్తులో ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించి, అత్యాధునిక సాంకేతికతలను అనుసంధా నించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రజలు 24/7 ఈ అత్యవసర నెంబర్‌ను ఉపయోగించుకోవచ్చు.

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి




లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం ప్రాంత ప్రజలు 112 అనే అత్యవసర సేవలు అందించే ఈ నెంబర్ ను ఉపయోగించుకోగలరు. 112 అనేది జస్ట్ నెంబర్ కాదు అత్యవసర సమయంలో ప్రజలకు ఒక వరం లాంటిది. 365 రోజుల్లో 24/7 ఎప్పుడైనా ఈ సర్వీస్ ను ఉపయోగించుకోవచ్చు. ఇది వరకు ఉన్న పోలీస్ 100, ఫైర్ 101. మెడికల్ 108. చైల్డ్ 1098 వంటి అన్ని సేవలకు ఇకపై 112కు కాల్ చేయవచ్చు. జీపీఎస్ ద్వారా ప్రదేశాన్ని గుర్తించి.. అధికారులు త్వరగా సంఘటన స్థలానికి చేరుకుంటారు. ఇకపై ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా ప్రజలు కేవలం 112కు ఫోన్ చేస్తే సరిపోతుంది. 112 నెంబర్ పై ట్రాఫిక్ కూడళ్ల వద్ద, ప్రజా రద్దీగా ఉండే ప్రదేశాల్లో పోస్టర్లను, బ్యానర్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

# పచ్చదనంతో పాటు స్థానికుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు

**శ్రీరాంపూర్, జూలై 03, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి గని ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి,పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా,పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.




గురువారం హైదరాబాద్‌కు సమీపంలోని కన్హాశాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ నుండి సీఎండీ ఎన్. బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి,పెద్ద ఎత్తున మొక్కలను నాటడం,పెంచడంతో పాటు ఎకో పార్కులను నిర్మించడం, వర్షారణ్యాలు,హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నారు.ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మీద, ఖాళీ ప్రదేశాలలో,బొగ్గు రవాణా బెల్టులకు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు. ప్రతీ ప్రదేశంలో నాటిన మొక్కలు 90% పైబడి పాదుకొని వృక్షాలుగా పెరగడానికి కృషి చేస్తారు. ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ, వారి అవసరాలకు, ఉపాధి కల్పనకు కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది.సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతోంది కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది అన్నారు. కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని,ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత,సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే,బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర బ్రార్,సింగరేణి డైరెక్టర్ పా గౌతం పొట్రు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**- ప్రతి పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి - మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలి - ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలి - తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జైపూర్,జూన్ 03. సూర్య మేజర్ న్యూస్ :**

విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బిడ్ మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. శారీరక, మానసిక ఎదుగుదల. లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం, అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉద్వారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, వరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు విలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, లబ్దిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.ఎం.ఎస్. ఫార్మర్ సర్వీస్ సెంటరు సందర్శించి ఎరువులు, విత్తనాల స్టాకు నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్రంలో ఉన్న స్టాకు నిల్వలు, ధరల వివరాలను ప్రదర్శించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని రైతులు కొనుగోలు చేసి, వాటికి సంబంధించి రశీదు తప్పనిసరిగా అందించాలని తెలిపారు అనంతరం గంగిపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టులో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు మండల కేంద్రంలోని తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు కార్డులు జారీ చేయాలని చేశారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ పనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 04 జూలై 2025



## జీవో 49 రద్దు చేయాలి ఆదివాసి

# హక్కుల పోరాట సమితి

**అదిలాబాద్ జులై 3 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ఆదివాసుల హక్కులకు భంగం కలిగించే జీవో నెంబర్ 49 వెంటనే రద్దు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వెంటనే జీవో నెంబర్ 49 రద్దు చేయాలని కోరారు. పొట్లూరు మండలంలోని ఆదివాసి భవనంలో గురువారం ఆర్యవైశ్య సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



నిర్వహించారు ఈ సమావేశానికి ఆదివాసి సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు మంత్రి సీతక్కరూ జిల్లా ఇన్చార్జి మంత్రి పదవి విధిగా కొనసాగించాలని గిరిజన సంక్షేమ శాఖను అప్పగించాలని ప్రధాన డిమాండ్లతో ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘాలు కోరాయి. హరితహారం పేరిట పోడు భూముల్లో మొక్కలు నాటటాన్ని ఆపివేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఆదివాసీలపై, పట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జి మంత్రిగా తొలగించడంతో ఆదివాసి జిల్లాగా పేరు ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అభివృద్ధి పరంగా ఆదివాసీల జీవవైద్యం తెలిసిన పరంగా ఉన్న మంత్రి సీతక్కను తొలగించడంతో అదిలాబాద్ జిల్లాకు ముఖ్యంగా ఆదివాసులకు అన్యాయం జరిగిందని గిరిన గిరిజన సంఘాల నాయకులు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన మంత్రి సీతక్కను అదిలాబాద్ ఇన్చార్జి మంత్రిగా ఇవ్వాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా సార్ మేడి మిశ్రమదుర్గు, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, తోటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరుసుకోల తిరుపతి రాజ్ గౌడ్ సేవాసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ విషయం రావు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన పూసం సచిన్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కడప నగేష్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రసార జిల్లా అధ్యక్షులు పెందుర్తి దాజీరావు, రాజు గోండు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నేస్తం శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం జంగు, కుడుమేత తిరుపతి,గిరిజన నాయకులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నాణ్యమైన బొగ్గు ఉత్పతి, రవాణా

# సింగరేణి సంస్థ లక్ష్యం

### - రీజియన్ క్వాలిటీ జిఎం గోపాల్ సింగ్

**మందమర్రి, జూలై 3, సూర్య మేజర్ న్యూస్**

ఏరియాలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించి వినియోగదారులకు అందించడమే సింగరేణి సంస్థ లక్ష్యమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ గోపాల్ సింగ్ అన్నారు. రీజియన్ క్వాలిటీ జీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన గురువారం తొలిసారిగా ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనకు ఏరియా



జనరల్ మేనేజర్ జి దేవేందర్, ఏరియా అధికారులు ఘన స్వాగతం పలికి మొక్కను అందజేశారు. అనంతరం జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం, అధికారులతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి తో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా క్వాలిటీ జిఎం మాట్లాడుతూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించి వినియోగదారులకు సకాలంలో రవాణా చేయడం సింగరేణి సంస్థ లక్ష్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, ఐఈడి ఎస్ఇ కిరణ్ కుమార్, ఏరియా సర్వే అధికారి భుక్య దేశాయ్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు అంతా తుస్సు - మాలక్ష్మి టికెట్ మగవారి దగ్గర వసూలు

**నేరడిగొండ జులై 3 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించి, పురుషులకు (మగవారికి) టికెట్ల రేట్లు పెంచి భారీగా మోసం చేస్తుందని బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుకే ఉచిత బస్ టికెట్ చేసి మహిళల టికెట్లను మగవారిపై వసూలు చేస్తున్నారని అన్నారు. అదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు గతంలో 30 రూపాయలు టికెట్ ఉన్న టికెట్లు ఇప్పుడు ఏకంగా ప్రభుత్వం 20 రూపాయలు పెంచి 50 రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రతిరోజు సుమారు 200 మంది గుడిహత్నూర్ నుండి అదిలాబాదుకు ప్రయాణిస్తే ఒక్కో వ్యక్తిపై రోజుకు 40 రూపాయలు అయితే నెలకు 1200 రూపాయలు అవుతుందన్నారు అలాగే



సంవత్సరానికి 14400 భారం పడుతుందన్నారు. ఒక వ్యక్తికి మూడు సంవత్సరాలకు 43,200 రూపాయలు భారం పడగా అలాగే 200 మంది ప్రయాణిస్తే సంవత్సరానికి రూపాయలు. ఎనిమిది లక్షల 864 0000వేల రూపాయలు అదనంగా భారం వేస్తుందని సోషల్ మీడియా నాయకులు మజర్ మండిపడ్డారు. అదిలాబాద్ నుంచి గుడియాత్తునూరు వరకు ఎలాంటి టోల్ గేట్ లేదని కానీ టోల్గేట్ రాలేదని అన్నారు. రాష్ట్రంలో డీజిల్ ధరలు పెరగ లేకపోయినా బస్సు చార్జీలు పెంచి ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి మగవారికి టికెట్ రేట్లను పెంచి డబుల్ టికెట్ల రూపంలో పైసలు వసూలు చేస్తుందని అన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ కపటి ప్రేమ బయటపడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్చార్జులను వెంటనే తగ్గించాలని టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మజర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బోథ్ ఎస్టి హాస్టల్లో విద్యార్థులు

# తినే అన్నంలో పురుగులు

### విద్యార్థి ప్రశ్నిస్తే టిసి ఇస్తానని బెదిరించిన హాస్టల్ ఇన్చార్జి

**నేరడిగొండ జులై 3 సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని ఎస్టి హాస్టల్లో విద్యార్థుల అన్నంలో పురుగులు వచ్చాయని ఏఐఎస్ఎఫ్ బోథ్ యూనిట్ తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు. విద్యార్థులు అన్నంలో పురుగులు వచ్చినయని హాస్టల్




ఇన్చార్జిని అడగగా( ప్రశ్నించగా) దానికి హాస్టల్ ఇన్చార్జి విద్యార్థికి టిసి ఇస్తానని బెదిరించడం ఎంతవరకు మంచిదని అన్నారు. విద్యార్థులు తినే అన్నం నాణ్యతతో కూడినది ఉండాలని, శుభ్రత ఉండాలన్నది విద్యార్థుల ప్రాథమిక హక్కు అని, అలాగే ఎస్టి హాస్టల్లో విద్యార్థులు తినే అన్నంలో పురుగులు రావడంతో తక్షణం ఆహార నాణ్యత పై విచారణ జరపాలని కోరారు. విద్యార్థిని బెదిరించిన హాస్టల్ ఇన్చార్జి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్లో



సామాజిక సంక్షేమ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీలు జరిపిస్తూ పరిశుభ్రత కాపాడాలని, విద్యార్థులు తమ హక్కులను ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేలి అన్నారు. హాస్టల్లో వర్షాకాలం సీజన్ వ్యాధులకు గురైన పిల్లలకు మెడిసిన్ సౌకర్యం లేకపోవడం బాధాకరమైన అన్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు కలుస్తామని తెలిపారు. ప్రెస్ నోట్ అందించిన వారిలో ఏఐఎస్ఎఫ్ బోథ్ యూనిట్ మండల అధ్యక్షుడు మున్నిప్, ఎల్. నరేష్, శ్రీకాంత్, నితీష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ

# జిల్లా మాధ్యమిక విద్యాధికారి

### - గణేష్ కుమార్

**నేరడిగొండ జులై 3 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జిల్లా మాధ్యమిక విద్యాధికారి గణేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ అధ్యాపకులతోపాటు నాన్ టీచింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యాధికారి గణేష్ కుమార్ మాట్లాడుతూ అడ్మిషన్లు పెంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మంచి మార్కులు రావడానికి తగు సూచనలు ఇచ్చారు. కళాశాలలో త్వరలో సీసీ కెమెరాలతో పాటు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. అధ్యాపకులతో విద్యార్థుల ఆదర్శ శాతం పెంచాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ శబానా తరన్నుమ్, సుభాష్, ప్రవీణ్, సురేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బి ఎల్ ఓ తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

### - ఆర్డీఓ శ్రీనివాస్

**లక్షెట్టిపేట, జూలై 03, సూర్య మేజర్ న్యూస్:**

బి ఎల్ ఓ తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ అని ఆర్డీఓ శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బీ ఎల్ ఓ, బీ ఎల్ ఓ ల సూపర్ వైజర్లకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బీ ఎల్ ఓ లు ఓటర్ జాబితా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ నమోదు విషయంలో పలు రకాల ఫారం లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో బీ ఎల్ ఓ లు



తీసుకునే జాగ్రత్తలు ప్రజాస్వామ్యం పరిరక్షణలో ఎంతో ప్రభావితం చేస్తాయన్నారు. ప్రతి బీ ఎల్ ఓ తమ పరిధిలోని ఓటర్ జాబితాపై స్పష్టమైన అవగాహనా కలిగి ఉండాలని వివరించారు. అనంతరం బీ ఎల్ ఓ లకు ఎగ్జామ్స్ నిర్వహించి,రోల్ ప్లే లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, మాస్టర్ ట్రైనర్ సంధ్యారాణి డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, బీ ఎల్ ఓ, బీ ఎల్ ఓ సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

## అనుమతులు లేని అక్రమ

# నిర్మాణాలపై కఠినచర్యలు తప్పవు

### - పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ

**ముధోల్ జులై 3, సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ అనుమతి లేని నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని గ్రామపంచాయతీ



కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న వారు విధిగా సరైన పత్రాలతో అనుమతి కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే తమ సిబ్బంది వార్డుల వారీగా అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి జాబితాను సైతం సిద్ధం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి విధిగా ఇంటి పన్ను సైతం చెల్లించాలని అన్నారు.

# అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు జారీ చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


**మంచిర్యాల,జులై03,సూర్య మేజర్ న్యూస్ :**
రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల లబ్దిదారులకు రేషన్ కార్డులను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి.దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులైన లబ్దిదారులకు మాత్రమే రేషన్కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, లబ్దిదారులు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నివాసాలకు అందుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించాలని, వాటర్ ట్యాంక్లు, మోటార్లు, పైప్లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ సదానందం, మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడ మాస బోనాలు

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**
తిర్యాని మండలంలో గురువారం శ్రీ సమ్మక్క- సారలమ్మ ఆలయ పూజారులు బొమ్మగోని సత్య గౌడ్, కరిగంటి బాపుల ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




బోనాలతో నిర్వహించే ర్యాలీలో శివసత్తులు ఆటలు, వారు చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం ఆలయ పూజారులైన సత్య గౌడ్ కరిగంటి బాపు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆషాడ మాసంలో ప్రత్యేకంగా అమ్మవార్లకు బోనం సమర్పించే కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ ఆషాడ మాసం సందర్భంగా శివసత్తులు ఆటలు విన్యాసాలతో అమ్మవార్లను ప్రసన్నం చేసుకుంటూ మండలంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పండి ప్రజలంతా సంతోషాలతో గడపాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమరి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నుండి పెద్ద ఎత్తున శివసత్తులు తరలివచ్చారు.

## రోశయ్య జయంతి అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
### - ప్రభుత్వ నిర్ణయం పట్ల నాయకుల హర్షం

**బెల్లంపల్లి, జులై 03, సూర్య మేజర్ న్యూస్:**
ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని అధికా రికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపట్ల



మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సంఘం అధ్యక్షులు బాల సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. బెల్లంపల్లి పట్టణంలో వారు మాట్లాడుతు కొణిజేటి రోశయ్య 16 సార్లు ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఎపి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్ గా పనిచేసి పార్టీలకు అతీతంగా దేశనాయకుల మన్ననలు పొందారని తెలిపారు. మహోన్నత వ్యక్తి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసు కోవడంతోపాటు ఆయన విగ్రహాన్ని లక్షీకాపూల్ వద్ద ఈనెల 4న ముఖ్రేయమంత్రి వంత్రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తంచేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అందరి సమిష్టి కృషితో తిర్యాణి ఆస్పిరేషనల్ బ్లాక్ జాతీయస్థాయిలో 5వ ర్యాంకు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని తిర్యాణి ఆస్పిరేషనల్ బ్లాక్ అందరి సమిష్టి కృషితో జాతీయస్థాయిలో 5వ ర్యాంకు సాధించిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని తిర్యాణి ఆస్పిరేషనల్ బ్లాక్ జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, దక్షిణాది రాష్ట్రాలలో మొదటి ర్యాంకు సాధించినందున తిర్యాణి మండలంలోని అన్ని శాఖల అధికారులు, జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిర్యాణి ఆస్పిరేషనల్ బ్లాక్ జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, దక్షిణాది రాష్ట్రాలలో మొదటి ర్యాంకు సాధించడంలో క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ



కార్యదర్శులు, అంగన్వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్ వైజర్లు, ఆశా కార్యకర్తలు, ఆయాల కృషి ఎంతో ఉందని, అందరి సమిష్టి కృషి వలన ఈ స్థానం సాధ్యమైందని అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధిపై దృష్టి సారించాలని, కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ క్రింద వెనుకబడిన ప్రాంతమైన తిర్యాణి మండలాన్ని ఎంపిక చేయడం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంఘాలు, మహిళల రివాల్వింగ్ ఫండ్, గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందించడం, శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించడం, విద్యా రంగ అభివృద్ధి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, భూదార్ కార్డుల జారీ వంటి అంశాలపై 100 శాతం అభివృద్ధి సాధించే విధంగా అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం జాతీయస్థాయి ర్యాంకు సాధించడంలో కృషిచేసిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### షరతులు లేకుండా
## ఎరువులు ఇవ్వాలి

**బేల,జులై 3, సూర్య మేజర్ న్యూస్ :**
రైతులకు ఏలాంటి షరతులు లేకుండా ఎరువులు ఇవ్వాలని రెడ్డిక యువజన సంఘం ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారస్తులు డి ఏ పి, యూరియా కొరత చూపెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వ్యాపారులు మాత్రం రైతులకు లింకు తో ఎరువుల అమ్ముతున్నారని పేర్కొన్నారు. మండల టాస్కోఫ్బర్స్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరారు. షరతులు లేకుండా ఎరువులు ఇవ్వాలని లేనియెడల రైతులతో కలిసి ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దత్త నీకం,ఏ ఆకాష్, మనోజ్ రెడ్డి, పవన్, అజయ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే దాడులు చేస్తున్నాం.:ఎక్సైజ్ సీఐ.
### - నాటుసారాయి తయారీలో వాడే బెల్లం పటిక స్వాదీనం

**కాగజ్నగర్ ,జూలై 3, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలోని చింతలమానేపల్లి మండలములోని నాటాసారాయి తయారీదారులు , ముడిసరుకు రవాణాదారులపై దాడులు నిర్వహించి (10) లీటర్లు నాటుసారాయి, నాటుసారాయి తయారీలో వాడే (1800) కిలోల పటికను, (100) కిలోల బెల్లమును మరియు నాటుసారాయి, బెల్లము, పటిక రవాణా చేసే హొండా యాక్టివా స్కూటీ, మహీంద్రా జెనియో



వాహనాలని స్వాదినపరుచుకొని (200) లీటర్లు బెల్లం పానకమును ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులు జాటోత్ నారి బాయి(రణవెల్లి) మరియు అజ్మేర శ్యామ్లాల్(లంబడిహెట్టి) లపై కేసు నమోదు చేసినట్టు కాగజ్నగర్ ఎక్సైజ్ సీఐ వి.రవి తెలిపారు. పట్టుబడిన ముడిసరకు విలువ సుమరు లక్ష రూపాయాలు ఉంటుంధని,ఈ దాడులలో ఎస్సైలు పి.లోభానంద్,ఐ.సురేష్ సిబ్బంధి కె.మల్లేష్, ఎం.సతీష్ పాల్గొన్నారని సి ఐ. తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం
### - ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్

**మందమర్రి, జూలై 3, సూర్య మేజర్ న్యూస్.**
మొక్కలు నాటడం ఒక్కటే కాదు, ప్రతి ఒక్కొక్కరి పేరుతో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టి పర్యావరణాన్ని కాపాడుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వర్ మాట్లాడుతూ మానవజాతికి మొక్కలే ఆధారమని అన్నారు. మొక్కలు పెంచడంతో వర్షాలు స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం స్వచ్ఛమైన వాతావరణం అందించిన వాళ్ళం



అవుతామని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం పరిరక్షించడం పాటు పచ్చదనం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి సునీత, హౌసింగ్ ఏఈ జోష్ణ, పంచాయతీ కార్యదర్శి హరీష్, ఈజిఎస్ టిఏ రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, బేర సమ్మయ్య, గ్రామస్తులు బొజ్జ రాజమణి, సంకే సమ్మక్క, ముప్పిడి అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.